తిరుమలలో రథసప్తమి విస్తృత ఏర్పాట్లు

వార్త 8లో..

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
సోమవారం 03, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే ఒక్కటే పోరాటం చేస్తోంది

- రాష్ట్ర అధ్యక్షులు ఐ ,వి, సుబ్బారావుజి
- జర్నలిస్టుల ప్రయోజనాలపై లోతైన అధ్యయనం జరగాలి
- పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: జర్నలిస్టుల ప్రయోజనాలపై లోతైన అధ్యయనం జరగాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు చేసేది ఒక్క ఏపీయూడబ్ల్యూజే నని చెప్పారు. తాను కూడా ఆ గూటి నుంచి వచ్చిన వ్యక్తినేనని చెప్పడానికి గర్వంగా భావిస్తున్నానన్నారు. చిత్తూరు జిల్లాలోని కాణిపాకం కేంద్రంలో ఆదివారం ఘనంగా ఏపీయూడబ్ల్యూజే చిత్తూరు తిరుపతి జిల్లాల విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించేందుకు తాను

2లో

ఎర్ర జెండా పోరాటాల ఫలితంగానే చట్టాలు వచ్చాయి

- పేదలకు ఇళ్ల స్థలాలు పంచిన చరిత్ర సిపిఐదే
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర-తిరుపతి: ఎర్రజెండా పోరాటాల ఫలితంగానే దేశంలో అనేక చట్టాలు వచ్చాయని ఆ చట్టాల ద్వారానే పేద ప్రజలకు కార్మికుల కర్షకుల మహిళా విద్యార్థి యువజన లకు రక్షణగా ఉంటున్నాయని అలాంటి చట్టాలను నేటి ప్రభుత్వాలు నీరుగారుస్తూ చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు తీవ్రంగా దుయ్యబట్టారు. ఆదివారం తిరుపతి రెండవ డివిజన్లోని కామ్రేడ్ కృష్ణారెడ్డి నగర్‌లో సిపిఐ శతవసంత వార్షికోత్సవాల సందర్భంగా కామ్రేడ్ కృష్ణారెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్.శివ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పుట్టి 100 సంవత్సరాలు వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు పోరాటాలు విజయాలను కూడా నెమరు వేసుకోవాల్సినటువంటి అవసరం ఉందని 100 సంవత్సరాల సిపిఐ పోరాటాల స్ఫూర్తితో ప్రజల్ని మరింత చైతన్యవంతం చేసి పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో రాజ భరణాల రద్దు బ్యాంకుల జాతీయకరణ దున్నే వానికి భూమి సంస్థానాల విలీనం లాంటి అనేక విజయాలను సాధించిన ఘనత సిపిఐ పార్టీ ఉందని అయితే నేడు మతోన్మాదం తలకెక్కిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన మహాత్మా గాంధీని చంపిన గాడ్సే కు గుడులు కట్టడం హంతకులను గొప్పగా కీర్తించడం చూస్తుంటే

2లో

ఉద్యోగులు ప్రణాళికాబద్ధంగా సేవలు అందించాలి

టిటిడి ఈవో జె.శ్యామల రావు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: రథసప్తమికి వచ్చే భక్తులకు ఉద్యోగులు సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా సేవలు అందించాలని టిటిడి ఈవో జె.శ్యామల రావు కోరారు. తిరుమల ఆస్థాన మండపం లో భక్తులకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన అధికారులు, సిబ్బందిలతో ఆదివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో, టిటిడి అదనపు ఈవో, టిటిడి జేఈవో, ఇంఛార్జి సివిఎస్వో, తిరుపతి ఎస్పీ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, రథసప్తమి రోజున గ్యాలరీలలో భక్తులకు అందించే సేవలపై ముందస్తుగా క్షేత్రస్థాయిలో కార్యాచరణ సిద్ధం చేసుకుని సమిష్టిగా విధులు నిర్వర్తించాలని కోరారు. ప్రతి గ్యాలరీకి ఇంఛార్జితో పాటు, అన్ని శాఖల విభాగాల అధికారులకు బాధ్యతలను అప్పగించామన్నారు. పోలీసులు, విజిలెన్స్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ప్రతి ఉద్యోగి కూడా సంబంధిత విభాగాలతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్నదానం, పోలీసు, విజిలెన్స్, ఇంజనీరింగ్, వైద్య, ఆరోగ్య, శానిటేషన్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది ఉమ్మడి కార్యాచరణతో సేవలు అందించాలని కోరారు. ఉన్నత ప్రమాణాలతో శానిటేషన్ సేవలు అందించాలని సూచించారు. అత్యవసర విభాగాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. చేయాల్సిన, చేయకూడని పనుల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఉద్యోగులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా భక్తులకు సేవలు అందించాలన్నారు. చక్రస్నానం రోజున ఉద్యోగులు తమకు అప్పగించిన ప్రాంతాల్లో విధులను నిర్వర్తించాలని కోరారు. నాలుగు మాడ వీధుల్లో దాదాపు 200 గ్యాలరీలు, 66 అన్నదాన కౌంటర్లు, 351 టాయిలెట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా రథసప్తమికి 3,500 మంది శ్రీవారి సేవకులు సేవలు అందిస్తారని ఈవో తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో చర్చించి సూక్ష్మ, స్థూల స్థాయిలలో సంబంధిత స్కిల్డ్, అన్ స్కిల్డ్ సిబ్బందిని నియమించకుని మరింత అప్రమత్తంగా అమలు చేసినప్పుడే ఎలాంటి కార్యక్రమాలు అయినా విజయవంతం అవుతాయన్నారు. గ్యాలరీలలో నియమితులైన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా తాము అందిస్తున్న విధులు, బాధ్యతలను భక్తులకు తెలియజేస్తే ఎలాంటి సమస్యలు రావన్నారు. ఏదైనా సమస్యలు వస్తే

2లో

చొరబడి దోచేశారు..

సోలార్ ఫెన్సింగ్ కట్ చేసి నాలుగు ఇళ్లలో 1.48 కేజీల బంగారు చోరీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: పోలీసులు ఎంత అప్రమత్తంగా ఉన్నా దొంగతనాలు మాత్రం ఆగట్లేదు. సెక్యూరిటీ, ఇంటి చుట్టూ ఫెన్సింగ్ లాంటివి ఏవీ ఇంట్లో ఉన్న సొమ్మును రక్షించలేకపోతున్నాయి. రోజుకో కొత్త ప్లాన్‌తో దొంగలు అంతకంతకు అప్డేట్ అవుతూ దోపిడీలు చేస్తున్నారు. తాజాగా తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. ఒకేసారి 4 ఇళ్లలో దోపిడీకి పాల్పడ్డారు. సోలార్ ఫెన్సింగ్‌ను కట్ చేసి మరీ దొంగతనం చేశారు. దొంగలు దాదాపు 1.48 కిలోల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయితీ పరిధిలోని సీపీఆర్ విల్లాలో జరిగిన ఘటన నగరాన్ని భయాందోళనకు గురి చేసింది. నాలుగు ఇళ్లను లక్ష్యంగా చేసుకున్న దొంగలు.. భారీ మొత్తంలో బంగారం దోచుకెళ్లారు. శనివారం అర్థరాత్రి సమయంలో విల్లా సోలార్ ఫెన్సింగ్ కట్ చేసి ఆయా ఇళ్లలోకి దుండగులు అక్రమంగా ప్రవేశించారు. అలా వరుసగా 80, 81, 82, 83 ప్లాట్లలో తమ చేతి వాటం ప్రదర్శించారు. 81వ ప్లాట్‌లో మేఘనాథ రెడ్డి ఇంటిపైన నిద్రిస్తుండగా కింద అంతస్తులో 1కేజీ బంగారం ఆపహరించారు. 82వ ప్లాట్‌లో దొర ప్లాస్టిక్ అధినేత

2లో

చట్టాలు వచ్చాయి

(మొదటి పేజీ తరువాయి) భవిష్యత్తులో ఈ దేశం ఏమైపోతుందో అన్న భయాందోళన కలుగుతుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు నిన్నటి దినం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశ మిగిల్చిందని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు ప్రాజెక్టులు ప్రత్యేక తరగతి హోదా రైతుల సంక్షేమం లాంటి వాటికి బడ్జెట్ కేటాయించకుండా మొండిచేయి చూపించి అంకెల గారడీతో కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్ను ప్రవేశ పెట్టిందని ఘాటుగా విమర్శించారు. దేశంలో పాలకులు తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలకు మూలం సిపిఐ పోరాటాలు ఫలితమే నని అలాంటి సిపిఐ ఎర్రజెండా పోరాటంలో ప్రజలంతా భాగస్వాములై ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలలో మమేకం కావాలని ఆయన సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలలో ప్రధానంగా దున్నేవానికే భూమి నినాదంతో లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు. ఆ పోరాటాల ఫలితంగానే ఇల్లు లేని నిరుపేద లందరికీ ఇంటి స్థలాలు పంచిన ఘన చరిత్ర సిపిఐ దని సిపిఐ పోరాట ఫలితంగానే నేడు పాలకులు పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టాలు మంజూరుకు శ్రీకారం చుడుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు పక్షపాత వైఖరి బుద్ధితో పేదలను మోసం చేస్తున్నారని అందుకోసమే సిపిఐ పార్టీగా ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఎర్రజెండాలు పాతి ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నదని అందుకోసం అర్హులైన పేదలను గుర్తించడానికి ఇళ్ల స్థలాల దరఖాస్తులను పేదవారి దగ్గరనుంచి స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీన ఇళ్ల స్థలాల కోసం జరిగే పోరాటంలో ఇండ్లు లేని నిరుపేదలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే.రాధాకృష్ణ, బి.నదియా, నగర కార్యదర్శి జె విశ్వనాథ్, నగర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, ఎన్డి రవి, ఎన్ శివ, కేవై రాజా, ఎం.రామకృష్ణ, ఎన్.మంజుల వివిధ ప్రజా సంఘాల నాయకులు వైయస్ మణి, గోవిందస్వామి, జే.నాగరాజు, అల్లా బక్షు, బినాగభూషణం,సుబ్బు, భాష, ప్రమీల, భాగ్య పాల్గొన్నారు.

జనసేన సభ విజయవంతం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో మొదటి జనసేన సభ విజయవంతం గా జరిగింది. స్థానిక జడ్పీ హైస్కూల్ సమీపం లో ఆదివారం జరిగిన జనసేన సభకు విశేష స్పందన లభించింది జన సైనికుల ర్యాలీ తో సోమల మండలంలోని కాకుండా పుంగనూరు నియోజకవర్గం అంతా జన సైనికుల ఆనందోత్సవాలతో ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. ఈ సభలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ పెద్దిరెడ్డి శకం ముగిసిందని అడవి దొంగ అని జైలుకు పంపడం దగ్గర్లోనే ముహూర్తం పెట్టామని చెప్పారు తంబళ్లపల్లి మదనపల్లి పుంగనూరు పులిచెర్ల తిరుపతి పలుచోట్ల చెరువులు బినామీ పేర్లతో భూములు అక్రమ ఆస్తులు సంపాదించారని బినామీ పేర్లతోనే కొనసాగుతున్నాయని అతి తొందర్లోనే కూటమి ప్రభుత్వం బినామీ భూములను పేదలకు పంచటం ఖాయమని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు చెందిన భూములను కూడా స్వాధీన పరుచుకుంటారని తెలిపారు రాబోయే ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీతో జనసేన పార్టీలో కాబోయే ఎమ్మెల్యే వేణుగోపాల్ రెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో జిల్లా స్థాయిలోనూ జన సైనికుల జనంలోకి తీసుకురావడంలో ముందంజగా పార్టీ అభివృద్ధి నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు ఆలయాలు స్కూల్ పిల్లలకు పుస్తకాలు బట్టలు ఉచిత వివాహాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలాంటి వ్యక్తి జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యేగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు మాట్లాడుతూ పెద్దిరెడ్డి చేసిన అరాచకాలను ఇక్కడ ఎవరిని అడిగినా చెప్తారు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చదలకు చెందిన శివ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎక్కువ చైర్మన్ వెంకట్ రెడ్డి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే ఒక్కటే పోరాటం చేస్తోంది

(మొదటి పేజీ తరువాయి) సిద్ధంగా ఉంటానని చెప్పారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూల దృక్పథంతో ఉందని తెలిపారు. ఈ ప్రభుత్వం జర్నలిస్టులకు మంచి చేస్తుందని వెల్లడించారు. ఏపీయూడబ్ల్యూజే తోనే తాను పోరాటాలు చేయడం నేర్చుకున్నట్లు చెప్పారు. ఈ సంఘం తనకు ఎంతో అనుభవాన్ని ఇచ్చిందన్నారు. ఏపీయూడబ్ల్యూజే అనేక రకాల సంక్షేమాన్ని అందిస్తోందన్నారు. కలం పట్టి నిజంగా పనిచేసే జర్నలిస్టులకు న్యాయం జరగాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టంపై అధ్యయనం చేయాలని సూచించారు. జర్నలిస్టులకు ఎటువంటి సమస్య వచ్చిన ఆదుకునేందుకు తాను సిద్ధంగా ఉంటానని వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి హాజరైన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టుల పక్షాన ఉంటూ అనేక పోరాటాలు చేస్తోందన్నారు. జర్నలిస్టులకు మేలు జరిగిందంటే అది ఏపీయూడబ్ల్యూజే తోనే సాధ్యమైందన్నారు. జర్నలిస్టులకు ఎటువంటి సమస్య వచ్చిన అండగా నిలబడే ఏకైక సంఘం ఏపీయూడబ్ల్యూజే ఒక్కటేనని , జర్నలిస్టుల హెల్త్ స్కీమ్, ప్రమాద బీమా వంటి సదుపాయాలు కూడా ఈ సంఘములోనే సాధ్యమైందని చెప్పారు. జర్నలిస్టు సంబంధించి అనేక సమస్యలను పలు ఉద్యమాలతో సాధించుకోగలిగినట్లు వివరించారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా జర్నలిస్టులపై దాడులు జరిగితే వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేసిన సంఘం ఏపీ యూ డబ్ల్యూజే అని చెప్పారు. కరోనా సమయంలో జర్నలిస్టులకు అండగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కరోనా తో మృతి చెందిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టమన్నారు. జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించిన సమయంలో ప్రభుత్వాలతో పోరాటాలు చేయడం జరిగింది అన్నారు. ఇతర సంఘాలకు, ఏపీయూడబ్ల్యూజే సంఘానికి ఉన్న తేడాలను ప్రతి జర్నలిస్టు గుర్తించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ అందేలా చర్యలు చేపడతామన్నారు. హౌసింగ్ పథకంపై ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. మభ్యపెట్టి మాయ చేసేలా చూస్తున్న కొన్ని సంఘాల వలలో జర్నలిస్టులు పడవద్దని సూచించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతి జర్నలిస్టులు విధులు నిర్వహించాలన్నారు. అప్పుడే తమ వృత్తికి న్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. చిత్తూరు జిల్లా అధ్యక్షులు లోకనాథం మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టులకు ప్రతినెల పెన్షన్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదన పెట్టాలని కోరారు. వ్యక్తుల కన్నా వ్యవస్థ ప్రధానమని, 70వ దశాబ్దంలోకి అడుగుతున్న ఏపీయూడబ్ల్యూజేకు ఏ ఒక్క యూనియన్ ప్రత్యామ్నాయం కాదన్నారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన ఏపీయూడబ్ల్యూజే దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే ఎల్లప్పుడు జర్నలిస్టులకు అండగా ఉండే సంఘం అని తెలిపారు. మాయ మాటలు చెప్పే ఇతర సంఘాలకు ఏపీయూడబ్ల్యూజే కి ఎంతో వ్యత్యాసం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బండపల్లి అక్కులప్ప, రాష్ట్ర ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గిరి, ఏపీయూడ బ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లోకనాథన్, మురళీకృష్ణ, తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అశోక్ కుమార్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్య దర్శులు రమేష్, కాళేశ్వర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా కుచెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక..

విశాలాంధ్ర-సోమల: సోమల మండలం కందూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1989-90 చదివిన 60 మంది విద్యార్థిని విద్యార్థులు వారి వారి భార్య లు, భర్తలు ఆదివారం కందూరు ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేశారు, అనంతరం తమ తమ గురువులు ను ఆహ్వానం పలికి జ్యోతి ప్రజ్వలన గావించి వారి పాద పద్మములు పూజలు నిర్వహించి వారి ఆశీర్వాదములను పొందారు, ఆతర్వాత అందరు సంతృప్తి చెందారు. అలాగే అందరు విందు వినోదలతో తమ యొక్క చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. వీరి గుర్తుగా త మ గురువులైన రాయప్ప రెడ్డి, పాపిరెడ్డి, కుశలన్న, సహదేవ రెడ్డి, విజయకుమారి లకు శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రతిమ ను, దుస్సాలువ తో పూర్వ విద్యార్థులు సత్కరించారు. పాఠశాల కు వాల్ క్లాక్ ను అందజేశారు. అలాగే పాఠశాలలో తమ గుర్తు గా మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు, అలాగే చిత్తులూరు సురేష్ బాబు వాసవి క్లబ్ తరఫున శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు కు తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో విజయలక్ష్మి, లక్ష్మణ్, జయ ప్రకాష్, సుజాద్ అలీ ఖాన్, సి. రమేష్ రెడ్డి, కుమార్, రెడ్డెప్ప, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చోరబడి దోచేశారు..

(మొదటి పేజీ తరువాయి) కేశవులనాయుడు అల్లుడు ఇంట్లో 48 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగలు చోరీ చేశారు. ఇక 80,83 ప్లాట్లను ఆ ఇళ్ల యజమానులు గెస్ట్ హౌస్గా వినియోగించుకుంటున్నారు. దుండగులు ఆ ఇండ్ల తలుపులు సైతం బద్దలు కొట్టి,లోనికి ప్రవేశించారు. అలా మొత్తం సుమారు 1.48 కిలోల బంగారు అపహరణకు గురైంది. ఆ తర్వాత ఉదయాన్నే దొంగతనం జరిగిందన్న విషయాన్ని గుర్తించిన ఆయా కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. జరిగిన విషయాన్ని చెప్పడంతో.. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ సైతం రంగంలోకి దిగి ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు. ఈ క్రమంలోనే బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. దోపిడీకి పాల్పడిన వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

ప్రణాళికా బద్ధంగా సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి) తక్షణం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గత బ్రహ్మోత్సవాల్లో, వైకుంఠ ఏకాదశి సందర్భంగా అందించిన స్ఫూర్తితోనే సేవలు అందించాలని కోరారు. రథసప్తమి సందర్భంగా వాహనానికి వాహనానికి మధ్య సమయంలో శానిటేషన్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ, టిటిడి ఉద్యోగులు, పోలీసు, విజిలెన్స్ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు సరైన పద్ధతిలో, సమయానుసారంగా అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జి సివిఎస్వో మణికంఠ చందోలు మాట్లాడుతూ, మాడ వీధుల్లో, గ్యాలరీలలో అత్యవసర పరిస్థితి తలెత్తితే అగ్నిమాపక, మెడికల్ టీంలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో టిటిడి అధికారులు, పోలీస్, విజిలెన్స్, శ్రీవారి సేవకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- కార్మికులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఏఐటీయూసీ మొదటి మహాసభ నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ ఏఐటీయూసీ నాయకులు గోవింద్ స్వామి అధ్యక్షతన ఎస్ఆర్ పురం రోడ్డు నుంచి పుల్లూరు క్రాస్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఏఐటియుసి నాయకురాలు రాధమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో స్కీం వర్కర్లుగా మహిళా కార్మికులు లక్షలాదిమంది పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆయమ్మలగా మధ్యాహ్న భోజన కార్మికులుగా అంగన్వాడీ కార్యకర్తలుగా ఆశా కార్మికులుగా స్వచ్ఛభారత్ కార్మికులుగా పనిచేస్తున్నప్పటికీ పనికి తగ్గ వేతనం ఇవ్వడంలో ప్రభుత్వాలు మీన వేషాలు లెక్కిస్తున్నాయి. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు కనీసం వేతనాలు ఇవ్వాలని ఆలోచన కూడా లేదు ఎన్నికల ముందు రాష్ట్రంలో అప్పటి ప్రతిపక్ష నాయకులు ప్రస్తుత రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మేము అధికారంలో వస్తే మహిళా కార్మికులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అధికారానికి వచ్చి 8 నెలలు కావస్తున్న కనీసం కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కూడా ముందుకు రావడం లేదు ఈ మహాసభ సందర్భంగా ఏఐటీయుసీగా మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణం మహిళా కార్మికులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి మధ్యాహ్నం భోజనం స్కూల్ ఆయమ్మలను గ్రీన్ అంబాసిడర్ చిరు ఉద్యోగాలను మార్చాలని అధికారులపై ఒత్తిడి తేవడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము. నిన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్కీం కార్మికుల జీతాలు సంబంధించి కనీసం మాట్లాడకుండా పోవడం దారుణం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ లో అయినా మహిళా కార్మికుల జీతాలు పెంచే విధంగా కేటాయింపులు జరగాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీతాలు పెంచాలని కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు గ్రీన్ అంబాసిడర్ జిల్లా కార్యదర్శి గోవిందస్వామి. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి రాధమ్మ మధ్యాహ్నం స్కూల్ ఆయమ్మల జిల్లా అధ్యక్షురాలు మంజుల మధ్యాహ్నం భోజనం పథకం కార్యదర్శి మల్లీశ్వరి స్కూల్ ఆయమ్మల మండల కార్యదర్శులు రాధా కోకిల ఇందిరాని మంజుల తులసి నిర్మల ఏఐటియుసి నాయకులు మోహన్ మురళి హరి గజేంద్ర వీరితోపాటు పెనుమూరు పాలసముద్రం ఎస్ఆర్ పురం కార్వేటినగరం గంగాధర్ నెల్లూరు నుంచి పెద్ద ఎత్తున మహిళా కార్మికులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఆర్టీసీ ఇన్‌ఛార్జి డీఎంగా మునిచంద్రయ్య

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో ఇన్ ఛార్జి మేనేజరుగా టి.మునిచంద్రయ్యను నియమించారు. ఈ మేరకు ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి డిపో మేనేజరుగా పని చేస్తున్న రాజవర్ధన్ రెడ్డి నాలుగు నెలల కిందట పదవీ విరమణ పొందారు. దీంతో ఈ బాధ్యతలను తిరుపతి డిపో మేనేజరు బాలాజీకి అప్పగించారు. బాలాజీని తిరుపతి డిపోకే పరిమితం చేసి... రీజనల్ మేనేజరు కార్యాల యంలో పని చేస్తున్న టి.మునిచంద్రయ్యకు శ్రీకాళహస్తి డిపో బాధ్యతలు అప్పగించారు. ఇన్ ఛార్జి డిపో మేనేజరుగా బాధ్యతలు తీసుకున్న మునిచంద్రయ్యను ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా సన్మానించడంతో పాటు శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా మునిచంద్రయ్య మాట్లాడుతూ... ఆర్టీసీ సంస్థ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసి డిపోని లాభాల బాటలో తీసుకు రావాలన్నారు. ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరుకున్నారు.

ప్రగతి సేవా సంస్థ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గూడూరు: ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, లక్ష్మి దేవి 28వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బాలాజీ నగర్‌లోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయము నందు వివాహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వివాహ వార్షికోత్సవ కేక్‌ను కట్ చేసి, 50 మంది నిరుపేద మహిళలకు చీరలు, చికెన్ బిర్యాని పంపిణీ చేయడం జరిగింది. ప్రగతి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్, ప్రగతి సేవాసంస్థ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభవన్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనలు

విశాలాంధ్ర-తిరుపతి: ప్రముఖ విద్యాకేంద్రంగా విరాజిల్లు తున్న తిరుపతి నగరంలో 17 సం.రాలుగా విద్యాభవన్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనలు జరగడం హర్షణీయం అని రచయితలు నిర్వాహకులు నడింపల్లి సత్య నారాయణ రాజుకు సంఘీభావం ప్రకటించారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాకం నాగరాజ, మన్నవ గంగాధర ప్రసాద్, అరసం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యువశ్రీ మురళి, నెమిలేటి కిట్టన్న, ప్రముఖ రచయితలు రాసాని, ఆర్ సికె రాజు, పేరూరు బాల సుబ్రమణ్యం, ఏనుగు అంకమ నాయుడు, అవధాని భరతశర్మ, ప్రసాద్‌లు ఈ పుస్తక పండుగలో వివిధ రకాల విలువైన పుస్తకాలు లభిస్తున్నాయని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో కూడా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు ఎస్పి మణికంఠ చందోల్ ఒక ప్రకటనలో తెలిపారు.

దివ్యాంగులకు హెల్పింగ్ హాండ్ సంస్థ చేయూత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హాండ్ సంస్థ 158 వ నెల దివ్యాంగులకు ఇచ్చే నెల సరుకులను పంపిణి చేసి దివ్యాంగులకు చేయూతనిచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయలసీమ కాలేజ్ అధినేత సుబ్బరామిరెడ్డి విచ్చేసి దివ్యాంగులకు నెల సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ సభ్యులందరూ నా స్నేహితులని, నా సహాయం వారికి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఇద్దరు పిల్లలకు హెల్పింగ్ సంస్థ ద్వారా తీసుకొని వస్తే వారికి ఫీజులో రాయితీ ఇవ్వడం జరుగుతుందని, ఈ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల్ని చాలా బాగున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్ బాయ్, సభ్యులు గరికపాటి రమేష్ బాబు, గుమ్మల రాజేశ్వరరావు కోళ్ల రవి, బాబా ఫరీద్ తదితరులు, హెల్పింగ్ హాండ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన ఉండాలి

జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మురళీకృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి: వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మురళీకృష్ణ తెలియజేశారు. ఆదివారం ఏపీ మోడల్ స్కూల్, హాస్టల్స్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు సందర్శించారు. అక్కడ విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై ఆరాధిశారు. హాస్టల్ గదులను పరిశీలించడంతోపాటు వారికి అందిస్తున్న టువంటి భోజనశాలను తనిఖీ చేయడంతో పాటు తాగునీటి ట్యాంకును కూడా పరిశీలించి క్లోరినేషన్ చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని వివరించడంతోపాటు హాస్టల్ కిటికీలకు మెస్సులను ఏర్పాటు చేసుకోవడంతో పాటు రాత్రిపూట వేపాకు పొగ వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో కిరణ్ కుమార్, ఎర్ర వారి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణమ్మ, ఆరోగ్యశాఖ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మినీ నిత్యావసర వాహనాలు నిలిపివేత.. అవస్థల్లో ప్రజలు

నిద్రావస్థలో రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలంలో నిత్యా వసర వస్తువులు పంపిణీ చేసే ఐదు మినీ వాహనాలు ఆగి పోవాడంతో సరకులు పంపిణి తో ప్రజలు అవస్థలు పడుతు న్నారు. మూడు నెలల క్రితం మండలంలో 15 మినీ వాహనాలలో అయిదుగురు వాహన యజమానులు సరుకులు పంపిణి చేయలేమని రాజీనామా చేసారు. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని గేట్ పుత్తూరు, లక్ష్మి నగర్, నందిమంగళం, రూరల్‌లో గోపాలకృష్ణా పురం, పరమేశ్వర మంగళంలలో ప్రత్యామ్నాయంగా ఆయా పరిధిలో రేషన్ షాపులకు పంపిణీ బాధ్యతలను అప్పగించారు. రూరల్ ప్రాంతాలలో అయితే పర్వాలేదు కానీ పట్టణంలో మాత్రం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వినియోగదారులు బయోమెట్రిక్ ద్వారా ఏ రేషన్ షాపు లేక మినీ వాహనాల నుంచి అయినా సరుకులను తీసుకోవచ్చు. ఇక్కడ సమస్య వచ్చింది. సరుకు వచ్చిన వెంటనే వేరే వీధిలోని, ఇతర కాలనీలోని వినియోగదారులు కూడా తీసుకోవడంతో స్టాక్ అయిపోవడంతో ఆ ప్రాంతంలోని వినియోగదారులు డీలర్లను ఉన్న చోటును వెతుక్కుంటూ వెళ్లాల్సి వస్తుంది. ముఖ్యంగా గేట్ పుట్టురులోని ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో ఆ నెల కోటను కూడా వినియోగదా రులు వదులుకోవాల్సి వస్తుంది. ఫిబ్రవరి నెలలో 24 వ వార్డు డీలర్ వార్తల రజినికి తెలియకుండానే డీలర్షిప్ రద్దు చేశారు. దీంతో లక్ష్మీ నగర్, బెస్త వీధి, కాపు వీధి, బందలదొడ్డి వినియోగదారులకు ఎక్కడ నిత్యవసర సరుకులు ఇస్తున్నారో తెలియక సతమతమవుతున్నారు. కొన్ని రేషన్ డీలర్లు వినియోగదారులకు కందిపప్పు పంపిణీ చేయడం లేదు. ఇకపోతే ప్రతినెల 20వ తేదీ నుంచి 30వ తేదీ లోపు పుత్తూరు, వడమల పేట, నారాయణవనం మండలాలకు సరుకులను విధిగా రేషన్ షాప్ డీలర్లకు పంపిణీ చేస్తున్నామని గోడౌన్ డిటి ముని వేలు తెలిపారు. ఈ మేరకు ఈనెల కోటగా 109 షాపులకు బియ్యం 600 క్వింటాళ్లు, చక్కెర 20 క్వింటాళ, 40 క్వింటాళ్లు కందిపప్పు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డీలర్ల నుంచి వినియోగదారులకు చేరవేసే బాధ్యత తమకు లేదని తెలిపారు.

ఘనంగా ఏఐ రోబోటిక్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-పుత్తూరు: పట్టణంలోని కాపు వీధి నందు గల స్వామి వివేకానంద పాఠశాలలో విద్యార్థులచే తయారు చేయబడిన ఏ.ఐ. రోబోటిక్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రైవేటు విద్యాసంస్థల రీజినల్ జోనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి గారు, జిల్లా ప్రెసిడెంట్ ఓబుల రమణారెడ్డి, సాయి జ్యోతి కళాశాల కరెస్పాండెంట్ రమేష్ హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సాంకేతికత అవసరం అని తెలియజేశారు. అందుకు అనుగుణంగా విద్యార్థి దశలో నుంచే ఎఐ సాంకేతికతను తెలియజేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను పాఠశాల కరస్పాండెంట్ సదాశివం డైరెక్టర్ సాహిత్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తిరుపతి: కుప్పం శ్రీ ప్రియా నర్సింగ్ హెూం డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని చిన్న బల్దార్ గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న సుమారు 350 మందికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించడం జరిగిందని అదేవిధంగా సుమారు 30 మందికి రోగులకు పెద్ద ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగిందని నిర్వాహకులు శ్రీ ప్రియా నర్సింగ్ హెూం అధినేత డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన వారికి వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్యాంపు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రైవేట్ మెడికల్ అసోసియేషన్ మెంబర్స్ తులసిరాం, విజయ మోహన్, మరియు శ్రీ ప్రియా నర్సింగ్ హెూమ్ వైద్యులు వెంకటేశ్వర్లు, సత్యం, వెంకటలక్ష్మి, ప్రశాంత్, సుబ్బారెడ్డి, హాస్పిటల్ పిఆర్ఓ లక్ష్మణ్, మరియు రోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కురకాల్వ సుధాకర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం అవిలాలకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కురకాల్వ సుధాకర్ జన్మదిన వేడుకలను అవిలాలలోని ఆయన నివాసంలో ఆదివారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కురకాల్వ సుధాకర్ కేకు కట్‌చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అభిమానులు తెలిపిన జన్మదిన శుభాకాంక్షలు స్వీకరించారు. పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆది వారం సాయంత్రం వరకు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖరు ఉపాధ్యక్షులు ప్రకాష్ డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: జిల్లా 9వ జిల్లా మహాసభ జరిగింది. ఈ మహాసభలు ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నీకు నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా నగిరి ఆటో వర్కర్స్ యూనియన్ తరపున జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా శేఖర్ జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రకాష్ ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా హరి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పైన ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధపడతామని అన్నారు. వీరికి ఎన్నికైన సందర్భంగా నగరి ఏఐటియుసి సీనియర్ నాయకులు వేలన్ భాష మురళి రాజేంద్ర వీరితో పాటు ఆటో ఏఐటియుసి నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

సేవా కార్యక్రమాలతోనే మానసిక సంతృప్తి

పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పిళ్ళై

విశాలాంధ్ర-పలమనేరు: సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వల్ల ఎంతో ఆత్మ సంతృప్తి లభిస్తుందని పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పిళ్ళై పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో భవనం నందు ఘనంగా జరిగిన సంస్థ 8వ వార్షికోత్సవము నందు ముఖ్యఅతిథిగా పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. సంస్థ గౌరవ అధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ పట్టణంలో నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రశంసలు అందుకుంటున్న పి.పి.ఎస్. కార్యవర్గాన్ని అభినందించారు. 2024-25 సంవత్సరంలో సంస్థ చేపట్టిన 35 పైగా కార్యక్రమాలను గురించి కార్యదర్శి టి.ఎల్. నరసింహులు ఆహుతులకు వివరించి మన్ననలు పొందారు. సంస్థ ఆర్థిక నివేదికను కోశాధికారి కే.జే.సన్నిరాజు సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. సమావేశంలో శ్రీపురం సీతారామయ్య, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు హరి, పట్టణ ప్రముఖుడు ఆకుల గజేంద్ర, సత్య ప్రకాష్, జీలూభాయ్, ఎల్లంపల్లి నరేంద్ర తదితరులు ప్రసంగిస్తూ పిపిఎస్ చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. అనాథ శవాల తరలింపు కోసం మరొక బండి సమకూర్చుకునేందుకు కొందరు దాతలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించినందులకు గానూ శ్రీమతి వల్లూరి సరిత భరతనాట్యం, డాక్టర్ బి రజిని డాన్స్ అకాడమీ, వీరాధి విజయ్ కుమార్ యోగా గురువు, దేవేంద్ర నాయుడు కరాటే మాస్టర్, ఏ.ఎన్.బాలాజీ భగవద్గీత బోధకులు, రిషబ్ ఓస్వాల్ పంత్ ఆల్ ఇండియా సీఏ ఫస్ట్ ర్యాంకర్, ఎం.విజయ్ కుమార్ మరియు ఎం.నాగప్ప అను వారిని ఉత్తమ సేవ పురస్కారాలు ప్రధానం చేసి అభినందించారు.

తిరుపతి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జననేత జగనన్న ఆదేశాల మేరకు జిల్లా పదవులు స్వీకరించిన వారంతా కష్టపడి పోరాడాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో మనమంతా ఐక్యతతో పోరాడితే పోయేది ఏమీ లేదని, పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీలో ఎవ్వరికి ఎక్కడ ఇబ్బంది కలిగినా జిల్లా నాయకత్వం మొత్తం అక్కడకు వస్తుందని, ఆ ధైర్యంతో ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. గత ప్రభుత్వంలో ఏ ఇంటికి వెళ్లినా జగనన్న సంక్షేమ పథకాలు కనిపించేవని, ఇప్పుడు ఎవ్వరిని కదిలించినా సరే మేము మోసపోయామన్న మాటలు తప్ప ఇంకేమీ వినిపించడం లేదన్నారు. అంతకు ముందు పెద్దిరెడ్డి, భూమనలతో కలసి మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

చిత్తూరు జిల్లా

ఆటో డ్రైవర్స్ కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ (ఏఐటీయూసీ) కు జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్ నాగరాజు, జిల్లా అధ్యక్షులుగా డి.మోహన్, ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.విజయ్ కుమార్, జిల్లా కోశాధికారిగా పి.రఘు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వసంత రాయలు, జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ. సత్యమూర్తి, ఎస్.విజయ చందర్, రమేష్, నూర్, వెంకటేష్, ఉదయ్ కుమార్, ఆదినారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్ సహాయ కార్యదర్శిగా మోహన్ బాబు, యుగంధర్, అరుణ్, ధన శేఖర్, ప్రకాష్, కరీం, నటరాజన్‌తో పాటు 12 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

దేవయ్య సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఉపాధ్యాయుడిగాను, సంఘ నాయకుడిగా వివిధ హెూదాలలో పనిచేసిన నేటితరం ఉపాధ్యాయులకు ఆదర్శనీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్వేటినగరం మండలం ఆర్కే బీ పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దేవయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ గురువే మిన్న అని ప్రస్తావించిన మహాకవి కబీర్దాస్ మాటలను వివరించి భగవంతుని గురించి జ్ఞానోదయం కల్పించింది గురువు అని గురువు గొప్పతనాన్ని తెలియజేశారు. నిర్మాణాత్మలైన ఉపాధ్యాయులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుడిగా, సంఘ నాయకుడిగా దేవయ్య సేవలను వక్తలు కొనియాడారు. దాతల సహకారంతో తాను పనిచేసిన చోట విద్యార్థులకు విద్యా సామాగ్రి, పాఠశాలలకు మౌలిక వసతులు కల్పనలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ దేవయ్య వృత్తి పట్ల అంకితభావం, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. దివ్య మాట్లాడుతూ పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించే వారిని పేర్కొన్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ సాంబశివాచారి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులకు కుటుంబ పెద్దగా స్నేహితుడిగా మార్గదర్శక ఆయన సేవలు మరువలేము అన్నారు. మండల యూటీఎఫ్ అధ్యక్షులు రాబర్ట్ మాట్లాడుతూ దేవయ్య చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్వేటి నగరం, కాలసముద్రం, ఎస్ఆర్ పురం, పుత్తూరు మన వివిధ మండలాల నుండి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని సాలువులతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి అరగొండ హేమచంద్ర రెడ్డి, అధ్యక్ష ప్రధాన ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, బోడు మోహన్, యువరాజు, నాగేంద్ర వర్మ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాబర్ట్, పి ఆర్ టి యు గురుమూర్తి, డైట్ అధ్యాపకులు చెంగల్ రాజు, జిల్లా మాజీ నాయకులు సహదేవ నాయుడు, దేవరాజు రెడ్డి, అటు కారు చంద్ర, గిరిబాబు, గురవయ్య కార్తికేయలు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, గుర్రప్ప, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

తపాలా జీవిత బీమాను సద్వినియోగం చేసుకోండి

- రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబానికి రూ. 6,47,581 అందజేత

- శ్రీకాళహస్తి సబ్ డివిజన్ తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తపాలా శాఖ జీవిత బీమాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి సబ్ డివిజన్ తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలోని చల్లపాలెం గ్రామానికి చెందిన వంకాయలపాటి హర్షవర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఇతను చల్లపాలెం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో తపాలా జీవిత బీమాను తీసుకొని ఏడాదికి రూ. 72 వేలు చొప్పున మూడు సంవత్సరాలు చెల్లించారు. దురదృష్టశాతంతో రోడ్డు ప్రమాదంలో మరణించారని చెప్పారు. దీనిపై తపాలా శాఖ డెత్ క్లైమ్ కి సంబంధించి రూ. 6,47,581 లక్షలు మంజూరు చేసిందని వివరించారు. ఈ నేపథ్యంలో శనివారం మృతిని తల్లి వంకాయలపాటి మాయాదేవికి మంజూరు మెమో అందజేసినట్లు చెప్పారు. దేశంలోనే మొట్టమొదటిగా ఇన్సూరెన్స్ ను తపాలా శాఖ ఫిబ్రవరి 1884న ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇప్పటికీ 141 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. ఇతర ఇన్సూరెన్స్ సంస్థల కన్నా తపాలా జీవిత బీమా తక్కువ ప్రీమియం- ఎక్కువ బోనస్ అందిస్తుందని అన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పి ఎల్ ఐ) గ్రామీణ తపాల జీవిత బీమా (ఆర్ పి ఎల్ ఐ) గురించి తమ గ్రామాల పరిధిలో ఉన్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లకు వెళ్లి తమ సిబ్బందిని సంప్రదిస్తే పూర్తి వివరాలు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు కుషిత్ బేగం, వాసుదేవ, మురళి, కిరణ్ పాల్గొన్నారు.

బోయకొండలో క్యూలైన్లు ప్రారంభించిన మండల అధ్యక్షుడు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆదివారం శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం ను ప్రారంభించిన గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరు గాంచిన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనాలను ప్రారంభించిన చౌడేపల్లి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) ఆలయ ఈఓ ఏకాంబరం. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ బోయకొండకు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి దర్శనం కొరకు ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం ప్రత్యేక దర్శనాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి ఉదయం నుంచి క్యూలైన్ లందు భక్తులు బారులు తీరారు అందరికీ తీర్థ ప్రసాదాలు త్రాగునీరు అందేలా సిబ్బందికి ఆలయ ఈవో ఏకాంబరం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరి రాజు, బోయకొండ సుబ్బు, మండల నాయకులు ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: గ్రామాల అభివృద్దే నిజమైన అభివృద్ధి అని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఆదివారం చిత్తూరు నగరపాలక సంస్థ 12వ వార్డు పరిధిలో రూ.80 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. నరిగపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ఎన్నికల సమయంలో పర్యటించిన పుడు గ్రామస్తుల విద్యుత్ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని, సమస్యను ఇదివరకే పరిష్కరించినట్లు చెప్పారు. నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని అవసరమైతే రానున్న వేసవిలో అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేయడానికి నగరపాలక అధికారులకు ఆదేశాలిస్తామన్నారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న అంగన్వాడి భవన స్థానంలో కొత్త అంగన్వాడీ భవనం నిర్మాణానికి గ్రామస్తులంతా కలిసి నిర్ణయించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకోవాలని, ఇందుకోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుతం బీసీ కార్పొరేషన్‌తో పాటు, ఇతర కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయడం జరిగిందని, రాయితీ రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే, మేయర్ ఎస్ అముదతో కలిసి గోపాలపురం గ్రామంలో సిమెంట్ రోడ్డు కాలువ, నరిగపల్లి ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు కాలువ, నరిగపల్లిలో సిమెంట్ రోడ్డు, అంగన్వాడి భవనం, ఎస్సీ కాలనీలో సిమెంటు రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతరం నరిగపల్లి వద్ద ఎన్పీఎల్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసేపు బ్యాటింగ్ చేసి అలరించారు. కార్యక్రమంలో చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు చంద్ర ప్రకాష్, వెంకటేష్ యాదవ్, రవి నాయుడు, గోపి, రాజా నాయుడు, సేటు, ప్రభాకర్, ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆదాయపు పన్ను స్లాబులపై బిగ్ ట్విస్ట్ ఇచ్చిన ఆర్థిక మంత్రి

- ఎన్.సోమ చంద్రారెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి లోక్ సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదాయపు పన్ను స్లాబులలో బిగ్ ట్విస్ట్ పెట్టారని పలమనేరు నియోజకవర్గం పెన్షనర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎన్.సోమ చంద్రారెడ్డి ఆరోపించారు. ఉద్యోగులు తమ ఆదాయం 12.75 లక్షల రూపాయలు మించకపోతే పన్ను చెల్లించవసరం లేదన్నారు. అయితే 12.80 లక్షల ఆదాయం వచ్చే ఉద్యోగి 60 వేల 750 రూపాయలు పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. అసలు ట్విస్ట్ ఇక్కడే ఉందన్నారు. ఒక ఉద్యోగి వార్షిక వేతనం రూపాయలు 12.80 లక్షలు అనుకుంటే అతను రిబేట్ పరిధిలోకి రాడు. వేతనం నుంచి 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ తీసివేయగా 12.05 లక్షలకు స్లాబుల ప్రకారం పన్ను పడుతుంది. అంటే దీంట్లో 4 లక్షల వరకు జీరో (0). 4-8 లక్షల ఆదాయానికి 5 శాతం చొప్పున 20 వేలు, 8-12 లక్షలకు 10 శాతం చొప్పున 40 వేలు, మిగిలిన 5 వేలపై 15 శాతంతో 750 రూపాయలు. మొత్తంగా 60 వేల 750 రూపాయలు పన్ను చెల్లించాల్సి వస్తుంది. అంటే 12.75 లక్షల కన్నా 5 వేలు ఎక్కువ ఉన్నందుకు 60 వేల 750 రూపాయలు పన్ను చెల్లించాల్సి వస్తుంది. ఇది చాలా లోప భూయిష్టం. అట్లు కాకుండా 12.75 లక్షల పైన ఉన్న ఆదాయానికి మాత్రమే పన్ను చెల్లించే విధంగా సవరణ చేయాలన్నారు. దీనిపై అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా పోరాటం చేయాలన్నారు.

శక్తి పీఠంలో వేడుకగా నాలుగో రోజు శ్రీ రాజ శ్యామల దేవి నవరాత్రులు

విశాలాంధ్ర-తిరుపతి: మండలంలోని రాయల చెరువు శ్రీ శక్తి పీఠంలో శుక్రవారం శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రుల్లో భాగం గా నాల్గవ రోజు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీశ్రీశ్రీ రమ్యానందభారతీ స్వామినీ దివ్య సమక్షంలో దేవికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రాజశ్యామలా దేవికి విశిష్టాలంకరణ హోమంతో పాటు 100 మంది స్త్రీ మూర్తులకు సువాసినీ పూజ నిర్వహించారు. శ్రీ పంచమి సందర్భంగా శ్రీ విద్యాకామేష్టి యాగము నిర్వహించి యాగములో భాగంగా హోమాగ్నిలో తయారుచేయబడిన సరస్వతీ లేహ్యమును ప్రసాదముగా భక్తులకు వితరణ చేశారు శ్రీ శక్తిపీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి, మాతాజీ శ్రీశ్రీశ్రీ రమ్యానందభారతీ స్వామిని కరకమలములచే పది సంవత్సరాల లోపు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహకులుభక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

ఘనంగా పశువుల పండుగ

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని ఇరంగారిపల్లి గ్రామపంచాయతీ ఇరం గారి పల్లి గ్రామంలో ఆదివారం పశువుల పండుగను ఘనంగా నిర్వహించారు. పశువుల పండగ సందర్భంగా గ్రామంలోని పశువులను శుభ్రంగా కడిగి కొమ్ములు జువ్వి రంగులు పూశారు. గ్రామంలోని వీధుల్లో పశువుల ఊరేగింపు నిర్వహించారు. ఎద్దుల కొమ్ములకు రాజకీయ నాయకులు, సినీ నటుల బొమ్మల పలకలు కట్టారు. ఎద్దులను పరుగులు తీయించారు. యువకులు ఉత్సాహంగా ఉల్లాసంతో ఎద్దులతో పాటు పరుగులు పెట్టారు. ఎద్దులకు కట్టిన పలకలను ఛేజిక్కించుకోవడానికి యువకులు ఉత్సాహం చూపించారు. పశువుల పండుగను చూడడానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు తరలివచ్చారు.

మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్య కేసులో పెద్ద ట్విస్ట్

భర్తే చంపేశాడని పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-మదనపల్లె: మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య కేసులో పెద్ద ట్విస్ట్ చోటు చేసుకుంది. భర్తే హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. మదనపల్లె పట్టణం రామారావు కాలనీకి చెందిన రెడ్డి రోజా(35), ను నిమ్మనపల్లె రోడ్డులోని విద్యోదయ స్కూల్ సమీపంలో ఉంటున్న లక్ష్మి రవికుమార్ కిచ్చి 15 ఏళ్ల క్రితం వివాహం జరిపించారు. లక్ష్మి రవికుమార్ ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తుండగా, రెడ్డి రోజా కలికిరి మండలం పారపట్ల సచివాలయంలో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తోంది. అయితే వీరిద్దరికి పిల్లలు పుట్టలేదు. శనివారం బంధువుల ఇంటిలో జరుగుతున్న ఓణీల ఫంక్షన్ కు వెళ్లేందుకు రెడ్డిరోజా, లక్ష్మి రవికుమార్ దంపతులు రామారావు కాలనీలోని ఇంటి పై గదిలోకి సిద్ధ పడేందుకు వెళ్లారు. కాసేపటికే లక్ష్మి రవికుమార్ తలుపు గడియ పెట్టుకుని బయటకు వెళ్లిపోయాడు. కుమార్తె ఎంత సేపటికి రాకపోవడంతో తల్లి మనవడిని పైకి పంపింది. పిల్లవాడు పైకి వెళ్లి తలుపు తెరచి చూసి గట్టిగా కేకలేశాడు. కుటుంబసభ్యులు పరుగున వెళ్లి చూడగా రెడ్డిరోజా ఉరికి వేలాడుతూ కనబడింది. వెంటనే కిందకు దింపి ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అందరూ ఆత్మహత్యగా భావించారు. కాగా భర్తే హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించాడని మృతురాలి తండ్రి రెడ్డప్ప పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతురాలి భర్త లక్ష్మీరవికుమార్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి నియోజకవర్గం మదనపల్లి మండలం పెంచుపాడు జడ్పీ హైస్కూల్ నందు దండు చారిటబుల్ ట్రస్ట్ దండు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్, రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచుపాడు మరియు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వివిధ ఆరోగ్య సమస్యలు పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులు మరియు వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంచిపాడు సర్పంచ్ మనోహర్, అంకి శెట్టిపల్లి సర్పంచ్ శరత్ రెడ్డి, మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కరీముల్లా, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ యూనిస్ పెంచిపాడు నాయకులు మజ్జిగ కేశవ, కొత్తపల్లి మహేష్, చరణ్, మల్లికార్జున్ రెడ్డి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా బిఎస్ఎన్ఎల్ టవర్

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని కాప్పల్లిపంచాయతీ అజ్జమ రెడ్డి పల్లి వద్ద ఏర్పాటుచేసిన బిఎస్ఎన్ఎల్ టవర్ అలంకారప్రాయంగా మారిందని వినియోగదారులు ఆరోపిస్తు న్నారు ప్రస్తుతం నెట్వర్క్ పోటీ ప్రపంచంలో బిఎస్ఎన్ఎల్ తక్కువ నెలసరి ప్లాన్లతో మిగిలిన ప్రవేట్ టెలికాం కంపెనీలకు సవాల్ విసిరింది దీంతో చాలామంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ కు మారారు అయితే టవర్ ఏర్పాటు చేసినా నెట్వర్క్ లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నామని వినియోగదారులు చెబుతున్నారు ఇప్పటికైనా సంబంధిత బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు స్పందించి సక్రమంగా టవర్ పని చేసే విధంగా కృషి చేయాలని కోరుతున్నారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చమని ప్రశ్నిస్తే అరెస్టులా ..

విశాలాంధ్ర-తిరుపతి: చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో విద్యా రంగ సమస్యలను పరిష్కరించండి అని నిరసన తెలిపిన అన్నమయ్య జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ అన్నమయ్య జిల్లా సంబేపల్లిలో జరిగినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, అన్నమయ్య జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని న్యాయమైన డిమాండ్లతో నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ ను పోలీసులు అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తిరుపతి జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక తీరు అధికారంలోకి వచ్చాక ఒక తీరు వ్యవహరించడం సరికాదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏఎస్ఎఫ్ నాయకులను అడిగి వినతి పత్రాలు ఇప్పించుకున్నారని మీరు మీ కుమారుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మన ప్రభుత్వం వస్తుంది మీరు నేరుగా సమస్యలు మా దృష్టికి తీసుకురావచ్చు అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాతో మాట్లాడిన మాటలు మర్చిపోయారని ప్రశ్నించారు. అధికారం చేపడితేనే అహంకారం అన్ని కూడా నెత్తికెక్కి కూర్చున్నట్లు ఉన్నాయి. ఈరోజు విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన తెలిపితే వాళ్ల విధానాలు ఇట్టే ఉంటాయని అంటున్నారు మా విధానాలు ఇట్టే ఉన్నప్పుడు గత ఐదు సంవత్సరాలు మాతో కలిసి ఎందుకు పనిచేశారు. వాళ్లకు పని పాట లేదు అని మైక్ లో మాట్లాడుతున్న 2029 ఎన్నికలలో విద్యార్థి సంఘాలు విద్యార్థులు యువత తలుచుకుంటే మీకు అధికారంలోకి రాకుండా పుట్టగతులు ఉండకుండా చేసే శక్తి సామర్థ్యం విద్యార్థి సంఘం నాయకులకు ఉన్నదని గుర్తుంచుకోండి. గతాన్ని మరిచిపోయే రాజకీయ నాయకులు ఎవరు కూడా పైకి వచ్చినటువంటి చరిత్ర లేదు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘ నాయకులకు మీరు ఇచ్చిన గౌరవం మర్యాదలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడికి పోయినాయి. ఏఐఎస్ఎఫ్ నాయకులకు పని పాటు లేక కార్యక్రమాన్ని తప్పుదారిన పట్టించడానికి నిరసన తెలుపుతున్నామని ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు. తక్షణమే బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోకపోతే మీరు రాష్ట్రంలో ఏ జిల్లాలో ఏ గ్రామంలో తిరిగిన కూడా ఏఐఎస్ఎఫ్ నాయకులు అడ్డుకోవడానికి సిద్ధంగా ఉంటారు. లాఠీలు తోటాలు ఉద్యమాలను ఆపలేవు ఒక్క విద్యార్థి నాయకుడిని అరెస్టు చేస్తే వందలాది మంది విద్యార్థులు విజయవాడలోని మీ కార్యాలయాన్ని ముట్టడిచడానికి సిద్ధంగా ఉంటామని హెచ్చరిస్తున్నాము. చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా విద్యార్థి సంఘం నాయకులు సమస్యలను మీ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయండి అంతేకానీ నోటికి వచ్చినట్టు మాట్లాడితే విద్యార్థి సంఘాలుగా చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) గా హెచ్చరిస్తున్నాము. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంద్రనాయక్, మోహన్ నగర నాయకులు సుబ్బు, ఓం రాజ్, గ్రేస్, విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో, ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

అక్రమ అరెస్టుకు నిరసనగా న్యాయపోరాటం చేస్తాం

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్

విశాలాంధ్ర-పీలేరు: అన్నమయ్య జిల్లా సంబేపల్లి లో జరిగిన సీఎం సభలో తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని గట్టిగా అరిచి వినిపించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్ ను పోలీసుల చేత పిడి గుద్దులు గుద్దించడమే గాక బలవంతంగా పోలీస్ స్టేషన్ లాకెల్లి రాత్రిపూట పోలీసుల చేత దగ్గర ఉండి తను అసభ్య పదజాలంతో దూషించడమే గాక, చిత్రహింసలు పెట్టించిన జిల్లా ఎస్పీని సస్పెండ్ చేయాలని సిపిఐ పీలేరు నియోజకవర్గం కార్యదర్శి డిమాండ్ చేశారు పీలేరులో తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారం లేనప్పుడు తను అరెస్ట్ అయినప్పుడు ప్రజాస్వామ్యం మంటగలుగుతుందని గగ్గోలు పెట్టిన సీఎం చంద్రబాబు అధికారానికి వచ్చిన తర్వాత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలను చులకన చేసే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు తమ న్యాయమైన కోర్కెలు మదనపల్లి బీటీ కళాశాలను యూనివర్సిటీగా చేయాలని, మదనపల్లి మెడికల్ కళాశాల,ప్రైవేటీకరణ చేయొద్దని, జీవో నెంబర్ 107 ,108 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేసిన వారిని ఈ విధంగా చిత్రహింసలు పెట్టడం ఏ రాజ్యాంగంలో ఉందని వారు ప్రశ్నించారు మేము కూడా ఈ విషయంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియజేయడంతో పాటు న్యాయపోరాటం కూడా చేస్తామని హెచ్చరించారు

డివిఎంసి ద్వారా విద్యుత్ లైన్ పరిష్కారం

విశాలాంధ్ర-పీలేరు: గత నెల జనవరిలో పీలేరులో జరిగిన విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను ఆయా శాఖలు పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం హర్షణీయమని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధి షావలి అన్నారు. పీలేరు పంచాయతీలోని పటేల్ వీధిలో ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కానీ, శిథిలావస్థకు చేరిన కరెంటు స్తంభాన్ని పీలేరు ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, ఏఈ ఖాదర్ ఇలాహి వెంటనే స్పందించి కొత్త కరెంటు స్తంభం ఏర్పాటుచేసి వెనువెంటనే కరెంటును కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఇదేవిధంగా పీలేరు మండల అధికారులను సమన్వయ పరచుకొని ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కార దిశగా కృషి చేస్తామని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధిషా వలి అన్నారు.

ప్రజా రంజక బడ్జెట్...

విశాలాంధ్ర-గూడూరు: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేటాయింపులు పై గిద్దలూరు మనోజ్ కుమార్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో 3.0 ప్రభుత్వంలో రెండవసారి ప్రజారంజకమైన వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, ఇది మంత్రి ప్రవేశపెట్టిన 8వ బడ్జెట్ అని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలు అభ్యున్నతి, అభివృద్దే ధ్యేయంగా ఈ బడ్జెట్ నిర్వర్తనం అన్నారు.. దేశంలోని మహిళలు, రైతులు, యువకులు, పేదలు అనే నాలుగు వర్గాలు ఆర్థికాభివృద్దే లక్ష్యంగా రూపొందించి, నరేంద్ర మోదీ నేతృత్వంలో 2047కి ప్రపంచంలో అతిపెద్ద దేశంగా అవతరించే భారత్ గా నిర్మించే బడ్జెట్ గా ఉందని అభివర్ణించారు. ఈ బడ్జెట్ ఎన్డీఏ కూటమితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుగా బడ్జెట్ ఉందని అన్నారు. పోలవరం నిర్మాణం కోసం, రాజధాని నగరం అమరావతి, రైల్వేలు, జాతీయ రహదారులు, విశాఖ స్టీల్ ప్లాంట్, ఎయిర్పోర్టు పునరుద్ధరణ మొదలైన అంశాలు దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆశాజనకమైన బడ్జెట్ గా ఉంది అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు మంచిది కాదని అన్నారు. ప్రజా జనకమైన బడ్జెట్ ను రూపొందించిన నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి గిద్దలూరు మనోజ్ కుమార్ అభినందలు, ధన్యవాదాలు తెలిపారు.

భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ వార్షికోత్సవానికి తరలిన రెడ్డి జేపీసీ సంక్షేమ సంఘం నాయకులు

విశాలాంధ్ర-కలికిరి: స్థానిక మండల కేంద్రంలో ఆదివారం ఇందిరమ్మ కాలనీ దగ్గర ధరణి హోటల్ నందు రెడ్డి జేపీసీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి అడ్వకేట్ ప్రసాద్ రెడ్డి ల ఆధ్వర్యంలో రెడ్డి జేపీసీ సంక్షేమ సంఘం కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిరుపతిలో జరుగుతున్న భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ ఎనిమిదో వార్షికోత్సవ కార్యక్రమానికి కలికిరి మండలం ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వాహనాలలో రెడ్డి జేపీసీ సంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వెళ్లడం జరిగింది.

జగన్ రెడ్డి ఫీజుల పేరుతో చేస్తున్న ఉద్యమాలు ఆపాలి

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్

విశాలాంధ్ర-మదనపల్లె: వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫీజుల పేర్లతో ఫిబ్రవరి 5న ఫీజు పోరు అని చేస్తున్న ఉద్యమాలను ఆపాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేశారు. మదనపల్లి లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మార్పురి రమేష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో 2000 కోట్లు బకాయిలు పెండింగ్లో పెట్టి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల జీవితాలు నాశనం చేశారన్నారు ఫీజు పోరు పేరుతో జగన్ రెడ్డి ధర్నాకు పిలుపునివ్వడం హాస్యస్పదంగా ఉందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో 16 లక్షల మంది విద్యార్థులకు రియంబర్మెంట్ ఇస్తే గత వైసిపి ప్రభుత్వం లో విడతలవారీగా తొమ్మిది లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్మెంట్ ఇవ్వడంతో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలకే 788 కోట్లు విడుదల చేసి 10 లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఉనికిని చాటుకోవడానికి ఫీజు పోరు పేరుతో రోడ్డుపైకి రావాలని ప్రయత్నిస్తున్నాడని ఫీజు పోరు పేరుతో రోడ్లపైకొచ్చి దొంగ నాటకాలు ఆడితే జగన్మోహన్ రెడ్డిని విద్యార్థులు తరిమి కొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కుమార్ శేఖర్. %టీఎంఖీ% జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కె రాజేష్ .ఎక్కలగడ్డ రెడ్డిప్రసాద్. గౌతమ్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో మిట్స్ ఎస్సీసిసి విద్యార్థుల ట్రెక్కింగ్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి, మిట్స్ యెన్.సి.సి క్యాడెట్స్ స్థానిక హార్సిలీ హిల్స్ నందు ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందు లో భాగంగా కళాశాలలోని ఎన్సిసి క్యాడెట్స్ ఉదయం హార్సిలీ హిల్స్ పైకి చేరుకున్నట్లు ఎన్.సి.సి లెఫ్టినెంట్ ఎన్ నవీన్ కుమార్ తెలిపారు. దేశ రక్షణ కొరకై అత్యవసర సమయాలలో ప్రతి ఒక్కరిని కాపాడుటకు వీలుగా క్యాడెట్స్ ట్రైనీ అయి ఉండేదుకు ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారని ఆయన అన్నారు. కళాశాల ఎన్సిసి క్యాడెట్స్ సుమారు 100 మంది ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమం పాల్గొన్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు రోప్ హ్యాండ్లింగ్, హిల్ క్లైంబింగ్ మొదలైన వాటిపై శిక్షణను అందజేశామని ఉదయం 7 గంటలకు ప్రారంభించి 11 గంటలకు చేరుకున్నట్లు ఆయన అన్నారు. హిల్స్ లో క్యాడెట్స్ కు సి సెరిటిఫికేట్, బి సర్టిఫికెట్ల పై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో హవల్దార్ నందన్ రామ్ మరియు హవల్దార్ మదన్ 35-ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ పాల్గొన్నారు.

కన్నతల్లిపై కుమారుడి దాడి

విశాలాంధ్ర- మదనపల్లె : కనీ.. పెంచి.. పెద్ద చేసిన కన్నతల్లి పై కుమారుడు కర్కశంగా వ్యవహరించాడు. తల్లికి వయసు మీద పడిందన్న ఆలోచన కూడా లేకుండా చితకబాదాడు. ఈ సంఘటన ఆదివారం కురబలకోట మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు.. కురబలకోటకు చెందిన లేట్ రసూల్ సాబ్ భార్య బావాబి (83) కి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నా.. ఒంటరి జీవితం గడుపుతోంది. తన భర్త నుంచి సంక్రమించిన భూమిలో జొన్న కర్రలు పండించుకుని వాటి విక్రయం ద్వారా జీవనం చేస్తోంది. చిన్న కుమారుడు షామీర్ భాష, తల్లికి తెలియకుండా ఆమెకు ఆసరగా ఉన్న ఆ జొన్న కర్రలను విక్రయించుకున్నాడు. విషయం తెలుసుకున్న తల్లి ఇలా చేస్తే తానెలా బ్రతకాలని కుమారున్ని ప్రశ్నించింది. వృద్ధురాలైన తల్లి అని కూడా చూడకుండా దాడి చేసి గాయపరిచాడు. విషయం తెలుసుకున్న పెద్ద కుమారుడు ముస్కాన్ అహ్మద్ వెంటనే తల్లిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించడంతో పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. బాధితురాలు ఈ మేరకు.. తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అన్నప్రాసనే అయుష్షు తీసిందా

ఆరు నెలల పసికందు మృతితో తల్లిదండ్రులకు కడుపుకోత

విశాలాంధ్ర- మదనపల్లె : రోజూ బిడ్డతో ఆడుకుంటున్న తల్లికి, కుటుంబ సభ్యులకు అంతులేని ఆనందం. పేరు పెట్టి అన్నప్రాసన చేయాలన్న తలంపుతో ఆదివారం గుడికి వెళ్లారు. పేరు పెట్టి అన్నప్రాసన చేసి బయటకు రాగానే బిడ్డలో కదలికల్లేవు. ఏమైందో ఏమోనని పరుగు పరుగున ఆసుపత్రికి చేరుకున్నారు. పరీక్షించిన వైద్యులు బిడ్డ లేదని చెప్పడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ హృదయ విదారక సంఘటన ఆదివారం మదనపల్లె జిల్లా ఆస్పత్రి వద్ద కనిపించింది. మృతి చెందిన పసికందు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గుర్రంకొండ మండలం, మర్రిమాకులపల్లెకు చెందిన బాలాజీ నాయక్, భారతి లకు ఏడాదిన్నరకితం వివాహమైంది. వీరికి ఆరు నెలల క్రితం పండంటి మగ బిడ్డ జన్మించాడు. అల్లారు ముద్దుగా పెంచుకున్న బిడ్డకు అన్నప్రాసన చేసి పేరు పెట్టాలని బంధువులతో కలిసి ఆదివారం తరిగొండ వద్ద ఉన్న లక్ష్మీ నరసింహస్వామి గుడికి వెళ్లారు. అక్కడ బిడ్డకు పూర్విక్ నాయక్ అని నామకరణం చేసి అన్నప్రాసన చేశారు. సంతోషంగా బయటికి వచ్చిన వారి ఆశలు క్షణాల్లో ఆవిరైపోయాయి. అన్నప్రాసన చేసిన కొద్దిసేపటికే బిడ్డ లో చలనం లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కన్నులు తెరవలేదు, ఉలుకూ పలుకూ లేదు. ఏమైందో ఏమోనన్న కంగారుతో తండ్రి పరుగు పరుగున ద్విచక్ర వాహనంలోనే బిడ్డను తీసుకుని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి చేరుకున్నాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆ పసికందు మృతి చెందినట్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దేవుని సన్నిధికి వెళ్లిన క్షణాల వ్యవధిలోనే తల్లిదండ్రులకు కడుపుకోత మిగలడంతో మేమేం పాపం చేసాం దేవుడా అంటూ విలపించడం చూపరులను తీవ్రంగా కలచివేసింది. ఆర్తనాదాలు చేసుకుంటూ మృతదేహాన్ని తీసుకొని వెళ్లిపోయారు. ఇలాంటి శిక్ష పగవారికి కూడా రాకూడదంటూ అక్కడి వారు చర్చించుకుంటూ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో

మార్చవన్నందుకు ఏఐఎస్ఎఫ్ నాయకులు అరెస్ట్ చేస్తారా

అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తున్న ఎస్ఐ,సిఐ,ఎస్పిని సస్పెండ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ నాయకులను విడుదల చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన పిలుపునిస్తాం

సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా ఫిబ్రవరి ఒకటో తేదీన సంబేపల్లి లో నిర్వహించిన సీఎం బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో మార్చద్దని,జీఓ నెంబర్ 107,108 రద్దు చేస్తామని మీరు ఇచ్చిన హామీలను అమలు చేయమని నినాదాలు ఇచ్చినందుకు ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమ అరెస్టు చేయడాన్ని సిపిఐ జిల్లా సమితి ఖండిస్తున్నట్లు . సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 107,108ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని,రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే కొనసాగించాలని,పిపిపి విధానంలో కి మర్చదండి అని డిమాండ్ చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి చితకబాదడం పూర్తిగా ప్రజాస్వామ్యం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీస్ అధికారులు ప్రజల ప్రాథమిక హక్కు పై ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు. ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని, తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే పోలీస్ అధికారులు రాజకీయ నాయకులకు సపోర్టుగా నిలబడుతూ,విద్యార్థి నాయకులను అసభ్యకరంగా తిడుతూ,అరెస్టు చేయడం,కొట్టడం ఇది ఎక్కడ ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు.అక్రమ అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను వెంటనే విడుదల చేయాలని,లేని పక్షాన సిపిఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సీఎం సభలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పట్ల జిల్లా ఎస్పీ సంబేపల్లి ఎస్,ఐ,సిఐ వ్యవహరించిన తీరు రాజ్యాంగ విరుద్ధమని,వీరు ప్రజాస్వామ్యంలో పనిచేస్తున్నారా అనే అనుమానం వస్తుందని,వీరిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె ఉపాధ్యాయునికి

జాతీయ స్థాయి అవార్డు

విశాలాంధ్ర- మదనపల్లె : తమిళనాడు లోని తిరుపత్తూరు లో అలరించిన జాతీయ స్థాయి ఉర్దూ కవి సమ్మేళనంలో మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న పఠాన్ మహమ్మద్ ఖాన్ కు జాతీయ స్థాయి ఆషిఖ్-ఏ-రసూల్ అవార్డు లభించింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు తమిళనాడు లోని తిరుపత్తూరు లో నిర్విరామంగా అఖిల భారత ఉర్దూ కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా తమిళనాడు అంజుమన్ -ఏ- మొహిబ్బాన్-ఏ- ఉర్దూ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ మజహర్ పీరా, కార్యదర్శి అన్వర్ ఖాదరీలు జాతీయ స్థాయిలో మహమ్మద్ ఖాన్ ఉర్దూ సాహితీ సేవలను కొనియాడారు. అనంతరం ఆయన కు దుశ్శాలువ, జ్ఞాపిక తో సత్కరించి జాతీయ స్థాయి అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉర్దూ కవులు, సాహితీ వేత్తలు, భాషాభిమానులు పాల్గొన్నారు.

కళాతరంగిని సంస్థ ఆధ్వర్యంలో

సంగీత నృత్య పోటీలు

విశాలాంధ్ర-మదనపల్లె: కళాతరంగిని సంస్థ ఆధ్వర్యంలో 171 వ సంగీత నృత్య పోటీలు చిన్నారి బాల బాలికలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు వేదికగా నిలిచాయి. ఆదివారం మదనపల్లి పట్టణం స్థానిక ప్రభుత్వ బిసెంట్ దివ్యజ్ఞాన (బిటి) కళాశాల నందు బిసెంట్ హాల్లో జరిగిన ఈ పోటీలకు పెద్ద సంఖ్యలో తమ ప్రతిభను చాటుకో వటానికి తరలివచ్చారు. కళా తరంగిణి సంస్థ నిర్వాహకులు రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కోఆర్డినేటర్లు అపస్మా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు సెవెన్ హిల్స్ స్కూల్ కరస్పాండెంట్ రఘునాథరెడ్డి, భయ్యా రెడ్డి వీర కేశవరెడ్డి, శ్రీనివా సులు నాయుడు,మోడెం శ్రీనివాస రావు, అభి, రామకృష్ణారెడ్డి, ఆనంద రెడ్డి లు హాజరయ్యారు. విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేశారు.

ముక్కంటి సేవలో దేవదాయశాఖ కమిషనరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని ఆదివారం రాష్ట్ర దేవదాయశాఖ కమిషనరు రామచంద్రమోహన్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి వీరికి దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్ రెడ్డి, ఏఈవో లోకేష్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, ఆలయ తనిఖీదారు సుదర్శన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వార్షికోత్సవ పూజల్లో ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలలో శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆయన సతీమణి రేణుకా రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం జరిగి 26 వసంతాలు పూర్తి కావచ్చిన సందర్భంగా నిర్వాహకులు ఆలయంలో ప్రత్యేక హోమాలు మరియు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజలలో వారు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగాను, ఆనందంగాను ఉండాలని ఆకాంక్షించతారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో పలమనేరు కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి. బాలాజీ, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రాంబాబు, గిరిధర్ గోపాల్, మురళి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి 04వ తేది మంగళవారం నాడు రథసప్తమి పర్వదినానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో సప్తమినాడు శ్రీ మలయప్పస్వామివారు 7 ప్రధాన వాహనాలపై ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. వాహనసేవలు తిలకించేందుకు వచ్చే భక్తులు చలికి, ఎండకు, వర్షానికి ఇబ్బందులు పడకుండా నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. శ్రీవారి భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేందుకు గ్యాలరీల్లో ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ భక్తులకు టీ, కాఫీ, పాలు, మజ్జిగ, మంచినీరు, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర, పొంగలి అందిస్తారు. వాహనసేవలను తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ మాడ వీధులను రంగవల్లులతో అందంగా తీర్చిదిద్దారు. ఎండలో నడిచేందుకు ఇబ్బంది పడకుండా వైట్ పెయింట్ వేశారు. భక్తులకు భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా టీటీడీ నిఘా, భద్రతా సిబ్బంది, పోలీసులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్లు సేవలందిస్తారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులకు విధులు కేటాయించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎస్వీబీసీలో వాహనసేవలను ప్రత్యక్షప్రసారం చేస్తారు.

టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయశాఖ కమిషనర్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫీషియో సభ్యునిగా దేవాదాయ శాఖ కమిషనర్ (ఎఫ్ఏసీ) కె.రామచంద్రమోహన్ ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. కె.రామచంద్రమోహన్ కు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ప్రశాంతి, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో కాణిపాకం ఆలయ ఈవో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన పార్వతీ సమేత పరమేశ్వరుని ఆదివారం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కార్యనిర్వహణా ధికారి పెంచలకిషోర్ దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనా నంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద పైప్ లైన్‌కు మరమ్మతులు.. నీటి సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మరమ్మతులు కారణంగా పెద్ద పైప్ లైన్ 800 నీటి సరఫరాలో అంతరాయంకు చింతిస్తున్నట్లు శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనర్ బి.ఎస్.గిరికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణమునకు నీటి సరఫరా చేయు పెద్ద పైప్ లైన్ 800 జి.ఆర్.పి మద్రాసు రోడ్డు, చిలకమ్మ గుడి వద్ద మరమ్మత్తుల గురి అయిన కారణంగా సోమవారం నీటి సరఫరాకు ఆలస్యం జరుగుతుందని, మధ్యాహ్నం కల్లా నీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని తెలియజేశారు. కావున పట్టణ ప్రజలు గుర్తించి సహకరించవలసిందిగా కమిషనర్ కోరారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, నాయుడుపేట, పిచ్చాటూరు, నాగలాపురం, నగరి, డక్కిలి, సదుం,
పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, యాదమరి, బైరెడ్డిపల్లె, శాంతిపురం,
గుడుపల్లె, చిత్తూరు రూరల్, పాలసముద్రం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134